సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శుక్రవారం, మే 31, 2024



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖరీఫ్ సాగు కోసం విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలో ఖరీఫ్ సాగులో భాగంగా వరి, పత్తి ఇతర పంటల విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎరువుల దుకాణ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి, ఎవరూ ఆందోళనలకు గురికాకుండా సహకరించాలని కోరారు.

- తెలంగాణ ప్రభ, సిరిసిల్ల

## ఎరువులు, విత్తనాలకు
# కొరత లేదు

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

- హెచ్చరించిన సీఎస్ శాంతికుమారి
- కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్
- విత్తన పంపిణీలపై ప్రతి రోజూ సమీక్షించాలి
- రైతులకు కావాల్సిన నిల్వలు ఉన్నట్లు వెల్లడి

2 లో



## విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే
# పీడీ యాక్ట్ కేసులే!



## ఘనంగా పోచమ్మతల్లి జాతర

### ఉత్సవాల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో గురువారం శ్రీనల్ల పోచమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీనల్ల పోచమ్మతల్లి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం జరగబోయే ఈ ఉత్సవాలు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హత్నూర మండల్ ఎంపీపీ నర్సింలు యాదవ్ పూజారి నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.



## విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే

# పీడీ యాక్ట్ కేసులే!

### హెచ్చరించిన సీఎస్ శాంతికుమారి

### రైతులకు కావాల్సిన నిల్వలు ఉన్నట్లు వెల్లడి

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతో పాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడూ తెలియజేయాలని ఆదేశించారు.





## శ్రీగంగాధర క్షేత్రం ఆరో వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీగంగాధర క్షేత్రం ఆరో వార్షికోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్య నారాయణ హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి రాఘవరెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, ఒగ్గు రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, పెద్దలింగపూర్ ఎంపీటీసీ కర్ణాకర్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు జమాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, తుమకుంట్ల రాజేందర్ రెడ్డి, సావనపల్లి రాకేష్, ఉస్మాన్, శ్రీనివాస్, నృత బాబు, తిరుపతి, పోతారాజు పర్శరాములు, అవరు బాలయ్య, వెంకటేష్ గౌడ్, బడుగు లింగం, బాలిరెడ్డి,గూడ నరేందర్ రెడ్డి, కుమార్, మంజూరు అలీ,తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి ఆరోపణలు సరికాదు

### ఖండించిన మెటుపల్లి బీఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల్ జిల్లా మెటుపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మెటుపల్లి మండల ఎంపీపీ మారు సాయి రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు ఖండించారు. ఐదుసార్లు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేలుగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంజయ్ ని ఎన్నుకున్నారన్నారు. పూర్తి మద్దతు తెలిపారని ఆయన గుర్తుచేశారు. నియోజకవర్గంలో అత్యధిక అభివృద్ధి జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభివృద్ధి కనబడుటలేదని వ్యాఖ్యానించారు. అవినీతి ఎక్కడ జరిగిందో నిరూపణ తేల్చాలన్నారు. లేదంటే నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫోన్ టాపింగ్‌పై కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులు ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన సంజయ్ గెలుపును ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్, తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, ఆకుల ప్రవీణ్, మొరపు తేజ, వెంకటేష్, ప్రణయ్‌గౌడ్, శ్యామ్, నరేష్, సతీష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రవేశాలకు

# ఇంటింటి ప్రచారం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రవేశాల కొరకు అధ్యాపకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండలంలోని పదిర, రాగట్లపల్లి, నారాయణపురం గ్రామాల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉచిత విద్యను అందిస్తున్నామనీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన , విశాలమైన గదుల సౌకర్యం, ఉచిత పుస్తకాలు, పోటీ పరీక్షలకు అనుగుణంగా బోధన, ఉపకార వేతనాలు అందించబడుతాయనీ, తెలిపారు. ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సేవకులను తయారు చేయడం, సాంస్కృతిక , క్రీడల్లో ప్రోత్సాహం జిల్లా , రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం, సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించడం, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ప్రతిభా పురస్కారాలు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ కళాశాలలో చేరాలనీ తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, కొడిముంజ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు చల్లని కబురు

- రాష్ట్రంలో మూడు రోజులు వర్షాలు
- వెల్లడించిన వాతావరణ శాఖ
- జూన్ 1నుంచి 3వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. జూన్ 1వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలో జూన్ 1న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం మీదుగా కేరళలోకి ప్రవేశించినట్లు వెల్లడించింది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని... కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, నైరుతి, మధ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండు మూడు రోజుల్లోనే విస్తరించవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.



# ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ, (ఇల్లంతకుంట) :** ఏఐసీసీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీధర్‌బాబు మంథని నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల మన్ననలను పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా జిల్లా అధ్యక్షులు మొదలై జాతీయ కార్యదర్శిగా ఉన్నారన్నారు. అటు పార్టీలో ఇటు ప్రజల్లో మంచిపేరు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, ఒగ్గు రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, పెద్దలింగాపూర్ ఎంపీటీసీ కర్ణాకర్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జమాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, తుమకుంట్ల రాజేందర్ రెడ్డి, సావనపల్లి రాకేష్, ఉస్మాన్, శ్రీనివాస్, నృత బాబు, తిరుపతి, పోతరాజు పర్శరాములు, అవరు బాలయ్య, వెంకటేష్ గౌడ్, ఎర్రోజు కిషన్, ఐదుగు లింగం, బాలిరెడ్డి, గూడ నరేందర్ రెడ్డి, కుమార్, మంజూరు అలీ, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే

### ఆర్డీవో ఎన్.శ్రీనివాస్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 'సీనియర్ సిటిజెన్స్ పిలుపు, వయోధికుల రక్షణ చట్టంపై అవగాహన' పుస్తకాలను ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వయోధికుల చట్టం కింద తల్లిదండ్రులు దాఖలు చేసిన కేసులను విచారించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...తల్లిదండ్రులైన వయోవృద్ధులను పోషించక నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురిచేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను మెట్‌పల్లి డివిజన్ పరిధిలో సేవలందిస్తున్న సీనియర్ సిటిజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్‌ను ఆర్డీవో అభినందించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి జిల్లా, డివిజన్, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్రేమను శృతి చేసుకోలేకపోతోంది

లోకనాయకుడు కమలహాసన్ సినీ వారసురాలిగా అడుగుపెట్టి సక్సెస్ మీటర్‌పై జర్నీ చేస్తున్న శృతిహాసన్ ప్రేమవ్యవహారంలో మాత్రం ఫెయిల్యూర్లను మూటగట్టుకుంటున్నది. 'నా డోర్స్ మూసేశాను. కీ అంటేనే అసహ్యం' అని హీరోయిన్ శృతిహాసన్ తన ఇన్‌స్ట్రాగామ్‌లో పెట్టిన పోస్ట్ ఈ చర్చకు దారితీస్తున్నది. శృతిహాసన్‌కు ప్రేమ అచ్చిరాలేదనుకుంటా.. ఇప్పటికే రెండుసార్లు ప్రేమ వ్యవహారంలో విఫమైన శృతిహాసన్ తాజాగా శాంతను హజారికా అనే టాటూ కళాకారుడికి బ్రేకప్ చెప్పిందని సమాచారం. దీంతో తాను ప్రస్తుతం సింగిల్‌నే అని.. మింగిల్ అవ్వాలనుకోవడం లేదని పేర్కొన్నారు. తాజాగా 'ఐ షట్ ద డోర్. అండ్ ఐ ఈట్ ద కీ. ఐ వోంట్ బీ నీడింగ్ దట్ మీ ఎనీమోర్' అంటూ ప్రేమలో ఓడిపోయిన వారు పాడుకునేలాంటి పాటను పోస్ట్ చేశారు. హృదయ తలుపులు మూసేశానని, ప్రేమ అనే తాళంతో దాన్ని తెరవాలనుకోవడం లేదని శృతి హాసన్ పాట రూపంలో పాడుతుందన్నమాట!